విడిప్రతి 40 పైసలు

# జమీన్ రైతు

శుక్రవారం 4-1-74

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 1

కౌసా +

తెందామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కళ్ళెప్రీగా తెగి పోయి హాయిగా నుండును. 'ఇసినోఫిలియా'కు బాలామందిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శక్తి రమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లి రు 4-25

వి. యస్. శర్మా
రామాశిసిది - నెల్లూరు

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
4-1-74 నుండి ఉదయం ఆటతో ప్రారంభం రోజూ 3 ఆటలు
యుల్ బ్రెన్నర్ నటించిన
Catlow–కాట్‌లో

6-1-74నుండి ఉదయం ఆటతో ప్రారంభం
Beneath the Planet of the Apes
పాతాళ నరకద్వీపం

# ఢిల్లీ పిలుపుకోసం బ్రహ్మానందరెడ్డి నిరీక్షణ

కొత్తసంవత్సరం వెంగళరావు మంత్రి వర్గానికి సుస్థిరత్వం కల్పించే సూచనలు స్పష్టంగా కనపడుతున్నాయి. వెంగళరావు పార్టీనాయకుడుగా నలుగుర్ని కూడగట్టు కొనిపోయే విధానాలకు నాందీవదనం పలికాడు.

మంత్రివర్గ విస్తరణ జనవరి ఆఖరుకో, ఫిబ్రవరి మొదటివారంవరకో వాయిదా పడినా, దానికి పెద్దగా ప్రాముఖ్యత లేదు.

**మా హైదరాబాదు విలేఖరి**

...క్కర లేదు. ఇంతుమించుగా మంత్రి వర్గంలో ఎవరెవరికి స్థానాలు ఇవ్వాలనో నిర్ణయించుకొనే మంత్రులకు సమాన స్థాయిలోగల ఉద్యోగాలు పంచుతున్నాడు ముఖ్యమంత్రి.

రాష్ట్రస్థాయి అభివృద్ధిబోర్డుకు ముఖ్య మంత్రి అధ్యక్షుడు అని నిర్ణయమైంది. మూడుప్రాంతాలకు వేర్వేరు అభివృద్ధిబోర్డు లను నిర్మించి, ముగ్గుర్ని ఎంచుకున్నాడు. సంజీవయ్యకు సన్నిహితుడైన కె. వి. నర సప్పను రాయలసీమ అభివృద్ధిబోర్డుకు, ఇప్పటి డిప్యూటీస్పీకరు జగన్నాథరావును తెలంగాణా అభివృద్ధిబోర్డుకు అధ్యక్షులుగా నియమించాడు. సర్కారుజిల్లాల అభివృద్ధి బోర్డుకు రేబాల దశరథరామరెడ్డి నిర్ణయం కూడా సముచితంగా వుంది.

జంట నగరాలు, విజయవాడ-విశాఖ పట్టణం అభివృద్ధికికూడా బోర్డులు నిర్మాణం చేయవల్సివుంది. మంత్రులు కావల్సిన కొందరిని వాటిలో సర్దుబాటుచేయవచ్చు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికికూడా మంత్రిపదవికి సమాన మైన హోదానే కల్పించనున్నారు. కార్య దర్శులకుకూడా అదేహోదాకల్పిస్తే మంత్రి పదవులు రాకపోయినా తత్తుల్య మయిన హోదాలుకలిగించినందుకు సంతో షించగలరు కొందరు.

ఈ ఏర్పాట్లన్నీ పూర్తయిననాడు మంత్రి వర్గ విస్తరణ ఇంకా తేలికపని అవుతుంది. ...నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో ...రుసూత్రాల పథకం కొత్తబలం పుంజు కుంటుంది. ఉభయపార్లమెంటుసభలలోను ఆమోదంపొందిన రాజ్యాంగ సవరణబిల్లు త్వరలో అధ్యక్షుని అనుమతితో శాసనం కాబోతుంది. తన్నేటి విశ్వనాథంగారి అరణ్యరోదనంవల్ల ప్రయోజనం నాస్తి. అది సంకేతప్రాయమైన నిరసనంగానే మిగులు తాయి.

ఆనాటికి అసెంబ్లీ, కౌన్సిల్‌కూడా ఆరు సూత్రాల పథకాన్ని ఆమోదిస్తూ తీర్మా నిస్తాయి. దాంతో వేర్పాటువాద ఉద్యమ సందర్భంలో రాష్ట్రాన్ని పట్టిపీడించిన గ్రహణచ్ఛాయలు పూర్తిగా తొలగిపోయి; ...కోల్పోయిన అవకాశాలను కూడ దీసు కుంటూ, నాల్గవప్రణాళికాకాలంలో కుంటు బడిన ఆర్థికప్రగతిని రెండింతల వేగంతో నడుపుకొని పోగలకాలం ప్రారంభమవు తుంది. నిజమయిన సంక్రాంతికి అంకు రార్పణ జరుగుతుంది అప్పటికి.

పార్టీలోనేవుంటూ వేర్పాటుమార్గమంటూ వచ్చిన తెలంగాణా వేర్పాటు కాంగ్రెసు వారంకూడా వెంగళరావు నాయకత్వాన్ని ప్రభుత్వాన్ని ఆలోగా ఐకమత్యంతో కాంగ్రెసుపార్టీకూడా రాష్ట్ర సమైక్యతా దీక్షకు పునరంకితం అవుతుంది. పోరం నప్పుంటు పోరం నాయకుడు డాక్టరు చెన్నారెడ్డి యూపిగవర్నరుగా వుంటూ వ్యక్తిస్వేచ్ఛ నిచ్చారు. మరి పోరంసభ్యులకు ఎందరికి మంత్రిపదవులు లభ్యమవుతాయనేది నెలా ఖరువరకు వేచివుండాలి.

...నెన్నంగానయినా మాజీ ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు వెంగళరావు ప్రధానమంత్రి అభ్యర్థికాదు, కాంగ్రెసు అధ్యక్షుడు శర్మ, హోంమంత్రి దీక్షిత్ ...మె వెంగళ్రావును బలపరుస్తున్నా

రని ప్రచారంచేసి వెంతంపాలు చేశాడు పి. వి. అందుకే ఆయనాడు ఢిల్లీలో కేంద్ర నాయకులముందు పంచాగ్ని మధ్యంలో ఒంటికాలిపై తపస్సు చేస్తున్నాడు- మళ్లీ వారి ... అందు

వల్లనే ఆయన వెంగళరావు ఢిల్లీలోకలిసి తన సహకారాన్ని వాగ్దానంచేశారు. లేక పోతే ఇన్నాళ్లు పి. వి. నమ్ముకున్నవారంతా గోదావరిలో మునగడమేగదా మిగిలేది?

—కొరవ గొ సెట్టి

## నెల్లూరు పట్టప్రదానోత్సవం



29తేది వి. ఆ. ఆర్. కాలేజి పట్టప్రదానోత్సవానికి విశ్వవిద్యాలయ లాంఛనాలతో వెళ్తున్న డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, కలెక్టరు శ్రీ ఒబయ్య; మధ్యవరుసలో ఎడమవైపు ప్రిన్సిపాల్ అహమద్‌వలి, మిగతావారు లెక్చరర్లు.

స్టాండర్డ్ మినరల్ ప్రొడక్ట్సు ప్రై. లి.
బొంబాయివారిచే తయారుచేయబడు
స్టాంటాక్సు డస్ట్
మీ పంటలతెగుళ్ళకు అద్భుతముగా పనిచేయును.
దీనిలో మెలాథియాన్ 2%, డి. డి. టి. 3% కలిసియున్నందున మందు ప్రభావం హెచ్చుచేయబడి వరి, మిరప, ప్రత్తి, వంగ, టమేటో ఇతర పంటలపై వచ్చు పోముపిప్పి (తెల్లతెగులు) పచ్చపురుగులు కొమ్మను కాయ తొల్చు పురుగులు మరియు వేరుశనగపైవచ్చు ఆకుముడత పేను బంక గొంగళిపురుగులవారినుండి పంటనుకాపాడి పైతెగుళ్ళను అద్భుతంగానివారించును
వాడవలసిన పరిమాణము : ఒక యెకరమునకు 15 Kg.
ఇది ప్రతి ఎరువుల అంగడిలో దొరకును
మరియు వారిచే తయారుచేయబడు ఇతర నమ్మకమైన పురుగు మందులు
ఎండ్రిన్, మెలాస్టాక్ (పొడి, నీళ్ళమందు), కార్బరైల్, జింక్ సల్ఫేట్, డి. డి. టి., ఫ్యూకాఫ్, హెప్టాక్లోర్; బెంజీన్ డి. 10, ఆల్డ్రిన్ మొదలగు మందులను వాడి మీ పంట తెగుళ్ళను నివారించుకొనండి.
ఇతర వివరములకు : బ్రాంచి ఆఫీసు
స్టాండర్డ్ మినరల్ ప్రొడక్ట్సు
ప్రైవేట్ లిమిటెడ్.
138/5, కంసాలిపేట - నెల్లూరు-2.
ఫోను : 976.
—: మరియు వారి ఇతర ఆఫీసులు :—
బొంబాయి, బరోడా, అహమ్మదాబాద్, మద్రాసు.

తప్పక విచ్చేయండి
చూడండి - ఆనందించండి
బికె - గ్వాలియర్
కేలికో
కౌంటర్ షో రూమ్
క్రొత్త సంవత్సరము
సందర్భమున
మా హృదయపూర్వక
అభినందనలు
తెలుపుచున్నాము.
కామధేను సిల్క్ హౌస్
చిన్నబజార్ - నెల్లూరు.
దుకాణ్; ఫోను 348, Res. 946
మేనేజింగ్ పార్ట్‌నర్
వాయపరపు పాండురంగగుప్త.

